


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ జగన్ కన్ను పడుతుంది. భూములివ్వకపోతే మెడలు వంచి బలవంతగా తీసుకుంటారు. వైసీపీ వాళ్లు తీసుకొచ్చింది భూరక్షణ కాదు.. భూ భక్షణ పథకం. మన భూమి పట్టాపై ఆయన (జగన్) ఫోటో వేసుకున్నారు. ప్రజలకు రక్షణ లేని చట్టం మనకు అక్కరలేదు. మేము అధికారంలోకి వస్తే.. భూ రక్షణ చట్టం రద్దు చేస్తాం. ప్రజలను బానిసలుగా చేయాలని చూస్తున్నారు. వారి ఆటలు ఇక సాగనివ్వం.

– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## జగన్ పాలనలో రివర్స్ గేర్‌లో రాష్ట్రం

- ధరాఘాతంతో పండుగకూడా చేసుకోలేని దుస్థితిలో జనం
- 5 ఏళ్లలో ఉత్తరాంధ్రకు ఏం ఒరగబెట్టారు?
- బొబ్బిలి రా.. కదలిరా బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబు

4

## చంద్రబాబుకు భారీ ఊరట

- మూడు కేసుల్లో ముందస్తు బెయిల్
- ఐఆర్ఆర్, మద్యం, ఇసుక కేసుల్లో బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబుకు భారీ ఊరట లభించింది. మూడు కేసుల్లో ఆయనకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్), మద్యం, ఇసుక కేసుల్లో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపి ఈ మేరకు నిర్ణయం ప్రకటించారు. చంద్రబాబును ఎన్నికలకు దూరం చేయాలన్న పన్నాగంతో సీఐడీ వరుసగా కేసులు పెట్టింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టు చేసిన తర్వాత ఓ కేసులో బెయిల్ వస్తే మరో కేసులో అరెస్ట్ చేయడానికి పీటీ వారెంట్లు వేసింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, మద్యం కేసు, ఇసుక కేసు.. ఇలా పలు కేసుల్లో సీఐడీ చంద్రబాబు పేరు చేర్చింది. ఈ మూడు కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు.

- మిగతా 3లో..

## జన్మలో జగన్ మళ్లీ గెలవడు!

- ఎమ్మెల్యేలను మార్చటం కాదు.. జగన్‌నే మార్చేసేందుకు జనం సిద్ధంగా ఉన్నారు
- త్వరలోనే పేదల ప్రభుత్వం, రైతు రాజ్యం వస్తుంది
- దేశంలో నెం.1 పెత్తందారు జగనే
- వైసీపీ నేతలు మెక్కిందంతా కక్కిస్తాం



తుని రా.. కదలి రా బహిరంగ సభలో చంద్రబాబు

5

## చేయిచేయి కలుపుదాం... ప్రగతి సాధిద్దాం: లోకేష్

-ఆదర్శ మంగళగిరికి అందరూ కలసి రావాలి
-తటస్థ ప్రముఖులతో కొనసాగుతున్న యువనేత భేటీలు



8

## అధైర్యపడొద్దు.. మీకు మేమున్నాం

### బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా

- ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 5 కుటుంబాలకు పరామర్శ
- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం అందజేత

7



## ఉమ్మడి కృష్ణా క్లీన్ స్వీప్ ఖాయం

- అచ్చెన్నాయుడు

10

## దుర్మార్గుడి పంచన చేరి దుర్భాషలా?

పదవి కోసం ఇంత దిగజారిపోతావా?

కేశినేని నానిపై దేవినేని ఉమ ఫైర్

2

## విశాఖను దోపిడీదార్లకు అడ్డాగా మార్చిన జగన్!

ముదుముక్కలాటతో జగన్ అండ్ కో కబ్జాలపర్వం

కేసుల కోసం విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ తాకట్టు

3

జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 11

## మద్య నిషేధం హామీ తుంగలోకి.. జగన్ ఆదాయం ఆకాశంలోకి

- విజయ్‌కుమార్

10

చైతన్యరథం

# దుర్మార్గుడి పంచన చేరి దుర్భాషలా?

## పదవి కోసం ఇంత దిగజారిపోతావా? | కేశినేని నానిపై దేవినేని ఉమ ఫైర్

- రెండుసార్లు ఎంపీని చేసిన టీడీపీపైనా విమర్శలు
- రాజకీయ భిక్షపెట్టిన బాబుపైనా నీ దూషణలు
- నష్టాల దెబ్బకు ట్రావెల్స్ వదిలేశావ్, ఆస్తులు అమ్ముకున్నావ్
- మేమంతా పార్టీకోసం మౌనంగా అవమానాలు భరించాం
- నానీ మాత్రం ప్రోటోకాల్ పిచ్చితో ప్రవర్తించాడు
- లోకేశ్ పాదయాత్రతో యువతలో చైతన్యం
- ఓడినా దెబ్బతిన్న బెబ్బులిలా మంగళగిరిలోనే తిరిగాడు
- ఇవేవీ నానీకి కళ్లకు కనిపించ లేదా?
- నిన్నటి దుర్మార్గుడైన జగన్ ఇప్పుడు సన్మార్గుడా?
- అమ్మలాంటి పార్టీని కించపర్చే హక్కెక్కడిది?
- చర్మం వలిచి చెప్పులు కుట్టించినా పార్టీ రుణం తీర్చలేం



అమరావతి: ఎంపీ కేశినేని నాని వ్యాఖ్యలు అవకాశవాద రాజకీయాలు, దిగజారుడుతనానికి ప్రతీకలని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. కేవలం తనకు సీటు రాదన్న అభద్రతా భావంతోనే నాని పార్టీ ఫిరాయించాదన్నారు. విజయవాడ లోక్‌సభ సభ్యుడిగా గెలిపిస్తేనే చంద్రబాబు, లోకేశ్‌లు ఆయనకు మంచివాళ్లవుతారా? అని ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు. ప్రజలిచ్చిన అధికారంతో ల్యాండ్.. శాండ్.. వైన్..మైన్.. సెంటు పట్టాలు,ఇతర కుంభకోణాల్లో రూ.2.5 లక్షల కోట్లు దోచేసిన అవినీతిపరుడి పక్కన చేరిన కేశినేని నాని, చంద్రబాబు, లోకేశ్‌లపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. ఎంపీ పదవి కోసం ఇంతగా దిగజారాలా? అని నానీని ప్రశ్నించారు. నిన్నటి వరకు ఆహా..ఓహో అన్న నోటికి ఇప్పుడు చెడ్డవాళ్లమైపోయామా? ఎంతమంది టీడీపీ కార్యకర్తల రెక్కల కష్టంతో తాను రెండుసార్లు ఎంపీగా గెలిచాడో నాని మర్చిపోయినా... పార్టీ మర్చిపోలేదు. గతంలో ప్రజారాజ్యం పార్టీని నాని ఏవిధంగా విమర్శించాడో తెలుసు. చంద్రబాబు గతంలో పాదయాత్ర చేస్తున్నప్పుడు నానీ ఆయన్ని కలిశారు. అప్పుడు ఆయన నానీకి విజయవాడ ఎంపీగా అవకాశమిచ్చారు. విజయవాడ మరియు ఉమ్మడి కృష్ణా జిల్లా అభివృద్ధికి చంద్రబాబు వందల కోట్లు కేటాయించారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రారంభమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ఆగిపోతే ఏనాడైనా ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడాదా? నానీకి ప్రోటో కాల్ పిచ్చి తప్ప.. విజయవాడ అభివృద్ధి పట్టదు అని ఉమా దుయ్యబట్టారు.

### నానీది దిగజారుడుతనం

టీడీపీ హయాంలో విజయవాడ సిటీ అభివృద్ధి ప్రజలకు తెలీంది కాదు. కృష్ణా జిల్లా టీడీపీ నాయకత్వం సామూహికంగా నగర, జిల్లా అభివృద్ధికి పాటుపడింది. పుష్కరాల సమయంలో వందలకోట్లతో కృష్ణానది వెంబడి ఘాట్‌లు నిర్మించి, రోడ్లు వేసింది టీడీపీ ప్రభుత్వం కాదా? టీడీపీ ప్రభుత్వంలో విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఎస్సీలు, ఎస్టీలు..బీసీలు.. మైనారిటీల అభివృద్ధికి ఎన్నికోట్లు ఖర్చుపెట్టారో నానీకి తెలీదా? కేంద్ర మంత్రి గడ్కరీతో మాట్లాడి కనకదుర్గ ఫ్లై ఓవర్ నిర్మించింది చంద్రబాబు కాదా? గన్నవరం విమానాశ్రయ అభివృద్ధికి నాడు కేంద్రమంత్రిగా ఉన్న అశోక్ గజపతి రాజు చొరవతీసుకుంది నిజం కాదా? విజయవాడ నగరంతోపాటు,చుట్టుపక్కల పచ్చదనం-పరిశుభ్రత కోసం టీడీపీ ప్రభుత్వం ఎన్ని నిధులు ఖర్చు చేసిందో నానీకి తెలుసు. 2019 నుంచి ఇప్పటివరకు ఎప్పుడైనా విజయవాడ నగరాభివృద్ధికి నిధులెందుకు ఇవ్వరని జగన్మోహన్‌రెడ్డిని నానీ నిలదీశాడా? టీడీపీ ప్రభుత్వంలో ప్రారంభమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ఆగిపోతే ఏనాడైనా ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడాదా? ప్రోటోకాల్ పిచ్చితో టీడీపీ నాయకులపై పడి ఏడవడం తప్ప, ఎప్పుడూ విజయవాడ అభివృద్ధి కోసం అధికారపార్టీతో మాట్లాడిందే లేదు.ఎంపీ టికెట్ రాదన్న అభద్రతా భావంతో విజయవాడలో..ఉమ్మడి కృష్ణాజిల్లాలో టీడీపీ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని చెప్పడం నానీ దిగజారుడుతనం కాకమరేమిటి? జగన్‌రెడ్డి కళ్లల్లో ఆనందం చూడటానికి ఇంతగా దిగజారాలా? అని నిలదీశారు.

### పొగిడిన నోటితోనే..

"దేశంలో నిజాయితీ ఉన్న అతి కొద్దిమంది నాయకుల్లో తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఒకరు" అంటూ గత సెప్టెంబర్ 8న పొగిడిన నానీకి, అదే చంద్రబాబు ఇప్పుడు పచ్చిమోసగాడయ్యాడా? మూడు నెలల్లో ఇంతగా దిగజారిపోవడానికి కారణమేంటో నానీ సమాధానం చెప్పాలన్నారు. వ్యాపారంలో నష్టాలొచ్చి..వాటిని భర్తీ చేసుకోవడానికే నానీ ట్రావెల్స్ బిజినెస్ వదులుకున్నాడు తప్ప.. చంద్రబాబు చెప్పారని కాదన్న విషయం ఎవరికి తెలియనిదని ప్రశ్నించారు. టీడీపీ నాయకులు తనను తిట్టారని, చంద్రబాబు తిట్టించారని చెప్పడం సరైందేనా? గత కొన్నేళ్లుగా నానీ టీడీపీలో ఉంటూ సొంతపార్టీ నాయకుల్ని నోటికొచ్చినట్టు తిట్టింది నిజం కాదా? ముఖ్యంగా చంద్రబాబు జైలు నుంచి వచ్చాక కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చినప్పుడు అహంకారంతో నానీ మాట్లాడిన మాటలకు సాక్షాత్తూ దుర్గమ్మే నానీకి ఈ దుర్గతి పట్టించిందని ఉమా అన్నారు.

### దెబ్బతిన్న బెబ్బులిలా లోకేశ్

యువగళం పాదయాత్రతో లోకేశ్ యువతలో చైతన్యం తీసుకురావడమే గాకుండా,తాడేపల్లిప్యాలెస్ వెన్నులో వణుకు పుట్టించాడు. రాష్ట్రవ్యాప్తంగా 3132 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన లోకేశ్,ప్రజాగళమై.. ప్రభుత్వంపై పెద్దఎత్తున యువతను చైతన్య పరిచారు. నేడు చంద్రబాబు 'రా..కదలిరా' సభలకు యువత కేరింతలు కొడుతోందంటే కారణం లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రే. విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీకి కంచుకోట. అలాంటిచోట గెలిచిన నానీ, తన అహంకారంతో ఓడిపోయినవారిని తిట్టినంత మాత్రాన మాకేమీ కాదు. కానీ తన అహంకారమే తనకు తీరని నష్టం చేకూరుస్తుందని గ్రహిస్తే మంచిది. నానీ ఎంతో మంది టీడీపీ నాయకులు,కార్యకర్తల్ని అవమానించినా, రాష్ట్రంకోసం.. పార్టీ కోసం .. చంద్రబాబుపై గౌరవంతో అన్నీ భరిస్తున్నారని నానీ తెలుసుకోవాలి. లోకేశ్ మంగళగిరిలో ఓడినా ఛాలెంజ్‌గా తీసుకొని మరలా అక్కడే గెలవాలనే పట్టుదలతో దెబ్బతిన్న బెబ్బులిలా ప్రజల్లో తిరుగుతూ నియోజకవర్గాన్ని టీడీపీ కంచుకోటగా మార్చాడు. ఓటమి భయంతో కరకట్ట కమల్ హాసన్ వైసీపీకి రాజీనామాచేసి వెళ్లిపోయాడని దేవినేని ఉమా వ్యాఖ్యానించారు.

### ఆ రెండు సంఘటనల్లో నానీ ఎక్కడ?

వైసీపీ గూండాలు గతంలో చంద్రబాబు ఇంటిపై దాడికి వచ్చినప్పుడు, మంగళగిరి పార్టీ కార్యాలయంపై దాడిచేసినప్పుడు నానీ బయటకురాలేదు. మాటమాత్రంగానూ స్పందించలేదు. ఒంగోలు మహానాడుకి లక్షలాదిగా పార్టీ కార్యకర్తలు తరలివస్తే, నానీ ఢిల్లీ వెళ్లిపోయాడు. రాజమహేంద్రవరంలో మహానాడు జరిగినప్పుడూ ఢిల్లీలో కూర్చున్నాడు. ఎంపీ హోదాలో నానీ అనుభవిస్తున్న ప్రొటోకాల్, ఇతర భోగాలన్నీ టీడీపీ కార్యకర్తల శ్వేదంవల్ల వచ్చినవేనని నానీ గుర్తించాలి. నేను నాలుగుసార్లు గెలిచినా అది కార్యకర్తల వల్ల, చంద్రబాబు ఇచ్చిన బీఫామ్, ఆయన నాయకత్వం వల్లే. మన చర్మం వలిచి చెప్పులు కుట్టించినా, తెలుగుదేశం పార్టీ రుణం తీర్చుకోలేమని ఉమా వ్యాఖ్యానించారు.

### తిట్టినోడి కారులో తాడేపల్లి కొంపకా..?

2019లో జరిగిన ఎన్నికల్లో నానీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులతో లాలూచీ పడి, టీడీపీకి అన్యాయం చేశాడు. నందిగామలో వసూల్ బ్రదర్స్, వెయ్యికోట్లు దోపిడీచేసిన వసంత కృష్ణప్రసాద్ నానీకి మంచివాళ్లా? వన్ టౌన్ లో కొబ్బరి చిప్పల మంత్రి అవినీతిపరుడని చెప్పిన నానీ, నేడు అదే వ్యక్తి కారులో తాడేపల్లి కొంపకు పోయి, బయటకు వచ్చి చిలుకపలుకులు పలికాడు. అమరావతి ఉద్యమంలో దాదాపు 200 మంది చనిపోయారు. రాజధాని రైతులపై 2వేలకు పైగా అక్రమ కేసులు పెట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. రైతులకు కౌలు కూడా ఇవ్వకుండా వేధిస్తున్నాడు. అలాంటి దుర్మార్గుడు నానీకి సన్మార్గుడు అయ్యాడా? టీడీపీ ప్రభుత్వంలో విజయవాడ సహా అమరావతి వైభవం ఎలా ఉంది.. ఇప్పుడెలా ఉంది నానీ అని దేవినేని ప్రశ్నించారు.

### ప్రజల కష్టాలు కనిపించడంలేదా?

నానీకి జగన్మోహన్‌రెడ్డి పాలనలో కనిపించిన గొప్పతనం ఏమిటి? జీతాలు పెంచమని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రోడ్డెక్కిన అంగన్ వాడీ సిబ్బంది నానీకి కనిపించలేదు. పోలీసులతో దెబ్బలు తిన్న సర్వశిక్షా అభియాన్ సిబ్బంది కనిపించలేదు. జీతాలు అందడంలేదు మొర్రో అంటున్న 108-104 అంబులెన్సుల సిబ్బంది కనిపించడంలేదు. జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పడుతున్న నరకయాతన కనిపించలేదు. వైసీపీ బీ ఫామ్ మాత్రమే నానీకి కనిపించిందని దేవినేని ఎద్దేవా చేశారు.

### నానీ అహంకారంతోనే అనర్థాలు

తిరువూరు టీడీపీ ఇన్ ఛార్జ్ శావల దేవదత్ ను నానీ తిట్టిన తిట్లు... ఆయనపై నానీ తన మనుషులతో చేయించిన దాడి.... కుర్చీలు వేయించిన వైనం అన్నీ గుర్తున్నాయి. ఎస్సీ నాయకుడు అని కూడా చూడకుండా దేవదత్ పై నానీ ప్రవర్తించిన తీరును ఎవరూ హర్షించరు. నానీ అహంకారంతో చేసిన చర్యలవల్ల 34 మంది టీడీపీ కార్యకర్త లు నేటికీ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు. 10 మంది టీడీపీ కార్యకర్తలు నూజివీడు జైల్లో ఉన్నారు. ఇదేనా నానీ..నీకు అండగా నిలిచిన టీడీపీ కార్యకర్తల పట్ల నీకున్న గౌరవం? బూతుల మంత్రిగా పేరు పొందిన కొడాలి నానీ, పోలీస్ కమిషనర్ తో మాట్లాడి, తనవెంట ఉండే కొద్ది మంది నాయకుల పేర్లు కేసుల్లో లేకుండా తీయించిన నానీ, మిగతా నాయకులు, కార్యకర్తలపై ఎందుకు కేసులు పెట్టించాడు? నానీ చేసిన పనికి నేటికీ టీడీపీ కుటుంబాలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. జైల్లో ఉన్న టీడీపీ కార్యకర్తల కుటుంబాల్ని నానీ ఎందుకు పరామర్శించలేదు? చంద్రబాబు పడుతున్న కష్టం చూసి, ఆయనకు, రాష్ట్రానికి అండగా నిలవాల్సిన సమయంలో నానీ ఇలా చేయడం సరికాదు. చంద్రబాబుని, ఆయన కుటుంబ సభ్యుల్ని దారుణంగా తిట్టిస్తున్న వ్యక్తి పంచనచేరి, తన స్వార్థం చూసుకున్న నానీకి ప్రజలే తగిన బుద్ధిచెబుతారని దేవినేని హెచ్చరించారు.

## అమరావతిని నాశనంచేసిన జగన్‌రెడ్డి మంచివాడా?

టీడీపీ-జనసేన ప్రభుత్వం గెలవడం... అమరావతి నిర్మాణం పూర్తి కావడం తథ్యం. అమరావతి నగరం ఇటు విజయవాడ..అటు గుంటూరు నగరాల్లో కలిసిపోయి దేశంలోనే గొప్ప మహానగరంగా నిలవడాన్ని నానీ కూడా చూస్తారు. ప్రజా రాజధాని అమరావతిని నాశనం చేసి, రాజధాని రైతుల్ని రోడ్లపాలు చేసి, వారిపై తప్పుడు కేసులు పెట్టి హింసించిన జగన్ రెడ్డి, నానీకి మంచివాడు కావడం నిజంగా బాధాకరం. ఎన్నికలలో గెలుపోటములు సహజం. గెలుపువల్ల వచ్చిన అహంకారం, బలుపుతో నోటికి అడ్డూఅదుపు లేకుండా మాట్లాడటం నానీకి మంచిది కాదు. నిజంగా నానీ చెప్పాలనుకుంటే తాను విజయవాడకు చేసింది ఏమైనా ఉంటే చెప్పుకోవాలి. కానీ ఇలా బరితెగించి మాట్లాడితే చూస్తూ ఊరుకోం. టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో ఒక్కరు కూడా నానీ వెంట వెళ్లరని దేవినేని ఉమా తేల్చిచెప్పారు.

## వైసీపీలో మరో వికెట్ డౌన్

### కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ రాజీనామా

విజయవాడ: పలువురు నేతల రాజీనామాలతో బేజారవుతున్న వైసీపీలో మరో వికెట్ పడింది. కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ బుధవారం వైసీపీకి రాజీనామా చేశారు. అంతేకాదు, తన ఎంపీ పదవికి కూడా రాజీనామా చేశారు. వైసీపీ అధినాయకత్వం కర్నూలు లోక్‌సభ టిక్కెట్‌ను ఇటీవల వేరే వారికి ప్రకటించింది. ఈ కారణంగానే మనస్తాపానికి గురై సంజీవ్ కుమార్ రాజీనామా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. తన నిర్ణయంపై డాక్టర్ సంజీవ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు.

తన అనుచరులు, మద్దతుదారులు, బంధువర్గంతో చర్చించిన తర్వాతే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని వెల్లడించారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశానని, ఇంకా ఏ పార్టీలో చేరాలనే దానిపై నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. తన సన్నిహిత వర్గాలతో చర్చించిన తర్వాత భవిష్యత్ గురించి ఆలోచిస్తానని చెప్పారు. మరో 10, 20ఏళ్లు రాజకీయాల్లో కొనసాగాలని కోరుకుంటున్నానని, తన ఆలోచనలను ప్రజల కోసం ఉపయోగించాలన్నదే తన కోరిక అని డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు. ఇటీవల విజయసాయిరెడ్డి అపాయింట్ మెంట్ కోరితే దొరకలేదన్నారు. విజయవాడ వచ్చి నాలుగు రోజులైందని, ఇక ఎక్కువ రోజులు వేచి చూడడం బాగుండదని భావించానని, మనసులో ఉన్నది చెప్పేయడం మంచిదని నిర్ణయించుకుని ఈ వివరాలు తెలుపుతున్నానని సంజీవ్ కుమార్ చెప్పారు.

### జగన్ తీరుపై బాలినేని అసంతృప్తి

సీఎం జగన్ తీరుపై మాజీ మంత్రి బాలినేని అసంతృప్తి వ్యక్తం చేసి, అలిగి విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లిపోయారు. సీఎంతో భేటీ ఉందని మూడు రోజుల క్రితం హైదరాబాద్ నుంచి బాలినేనిని విజయసాయిరెడ్డి పిలిపించారు. సీఎం అపాయింట్ మెంట్ కోసం 3 రోజుల నుంచి విజయవాడ లెమన్‌ట్రీ హోటల్‌లో బాలినేని ఎదురుచూపులు చూశారు. సీఎం జగన్ దర్శనం దొరక్కపోవడంతో అలిగి హైదరాబాద్ వెళ్లిపోయారు.

ఒంగోలు ఎంపీ, దర్శి, కనిగిరి, మార్కాపురంలో తాను చెప్పిన వారికి టిక్కెట్లు ఇవ్వాలని బాలినేని డిమాండ్ చేస్తున్నారు. దీనికి జగన్ నుండి స్పందన రాకపోవటంతో, ఐ ప్యాక్ సభ్యులతో తన నిర్ణయం చెప్పి బాలినేని హైదరాబాద్ వెళ్లిపోయారు.



“రా కదలిరా” బొబ్బిలి, తుని బహిరంగ సభల దృశ్య మాలిక
















# అధైర్యపడొద్దు.. మీకు మేమున్నాం

## బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా

ఎమ్మిగనూరు: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం తట్టుకోలేక, మనస్తాపానికి గురై చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఆయన సతీమణి నారా భువనేశ్వరి బాసటగా నిలిచారు. అధైర్యపడొద్దు.. మీకు మేమున్నాం అని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బాధిత కుటుంబాలను భువనేశ్వరి బుధవారం పరామర్శించారు. నియోజకవర్గంలోని నందవరం మండలం, మాచాపురం గ్రామంలో పార్టీ కార్యకర్త హనుమంతు(63) గుండెపోటుతో గత ఏడాది అక్టోబర్ 24న మృతిచెందారు. హనుమంతు భార్య పార్వతి, కుమారులు వెంకటేష్, వెంకటరాముడు, ఈశ్వరప్ప, శ్రీనివాసులు, కుమార్తె హేమలతలను భువనేశ్వరి ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించారు. అనంతరం నందవరం మండలం, ముగతి గ్రామంలో మాదిగ నాగరాజు(50) కుటుంబాన్ని పరామర్శించారు. నాగరాజు గత ఏడాది సెప్టెంబర్ 23న గుండెపోటుతో మృతిచెందారు. నాగరాజు భార్య లలితాంబ, కుమారుడు రమేష్, కుమార్తె ప్రియాంకలను భువనేశ్వరి ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించారు. అనంతరం గోనెగండ్ల మండలం, బండమీది అగ్రహారం గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 12న గుండెపోటుతో మృతిచెందిన సుధాకర్ నాయుడు(40) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. సుధాకర్ నాయుడు భార్య రాధమ్మ, కుమారుడు హరికృష్ణ, కుమార్తెలు పుష్పవతి, రమాదేవి లను ఓదార్చారు. అనంతరం గోనెగండ్ల మండలం అల్వాల గ్రామంలో అరికంటి ఈరన్న(45) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక ఈరన్న గత ఏడాది సెప్టెంబర్ 10న గుండెపోటుతో మృతిచెందారు. ఈరన్న భార్య కర్రెక్క, కుమారులు రమేష్, జాన్, రవికుమార్ లను పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం అందించారు. అనంతరం గోనెగండ్ల మండలం, ఎర్రబాడు గ్రామంలో పార్టీ కార్యకర్త కొండ్లయ్య(60) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. కొండ్లయ్య గత ఏడాది సెప్టెంబర్ 18న గుండెపోటుతో మృతిచెందారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఓర్వకల్లు విమానాశ్రయం నుండి హైదరాబాద్ కు తిరిగి వెళ్లారు. కర్నూలుజిల్లా పర్యటనలో భువనేశ్వరి వెంట జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.













# చేయిచేయి కలుపుదాం...
# ప్రగతి సాధిద్దాం: లోకేష్

**ఆదర్శ మంగళగిరికి అందరూ కలసి రావాలి • తటస్థ ప్రముఖులతో కొనసాగుతున్న యువనేత భేటీలు**

మంగళగిరి: రాష్ట్రంలోనే మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి నియోజకవర్గంలోని ప్రముఖులంతా కలిసి రావాలని టీడీపీ యువనేత నారా లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలోని తటస్థ ప్రముఖులతో లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి. బుధవారంనాడు తాడేపల్లికి చెందిన ప్రముఖులు రొంతిరెడ్డి మురళీకృష్ణారెడ్డి, తాడేపల్లి మహానాడు కాలనీకి చెందిన రాజా లక్ష్మీప్రసాద్, అదే ప్రాంతానికి చెందిన బుడ్డా సోమేశ్వరరావులను యువనేత మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తొలుత తాడేపల్లి 4వ వార్డులో నివసిస్తున్న రొంతిరెడ్డి మురళీ కృష్ణారెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులు యువనేతను సాదరంగా ఆహ్వానించారు. మంగళగిరి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి అన్నివర్గాల సహకారం అవసరమని అన్నారు. మరో 3 నెలల్లో చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రజాప్రభుత్వం అన్నివర్గాలకు అండగా నిలుస్తుందని చెప్పారు. అనంతరం తాడేపల్లి మహానాడు కాలనీకి చెందిన ప్రముఖ టీడీపీ నేత, శ్రీభరత్ స్కూల్ అధినేత రాజా లక్ష్మీప్రసాద్ ను ఆయన నివాసం లో కలుసుకున్నారు. బీసీల పుట్టినిల్లు అయిన తెలుగు దేశం పార్టీ ద్వారా బలహీనవర్గాల అభ్యున్నతి సాధ్యమని చెప్పారు. జగన్ ప్రభుత్వం విద్యావ్యవస్థను సర్వనాశనం చేసిందని తెలిపారు. విలీనం పేరుతో ఎయిడెడ్ విద్యాసంస్థల ఆస్తులను కొల్లగొడుతూ పేదవిద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. మంగళగిరిని నెం.1గా మార్చే అభివృద్ధి ప్రణాళికలు తయారుచేస్తున్నామని, ఇందుకు మీ వంతు సహకారం అందించాలని కోరారు. తర్వాత తాడేపల్లి 23వ వార్డు మహానాడు కాలనీకి చెందిన టీడీపీ ప్రముఖుడు డాక్టర్ బుడ్డా సోమేశ్వరరావును ఆయన నివాసంలో కలుసుకున్నారు. సోమేశ్వరరావు ఆర్ఎంపీ డాక్టర్ గా గత 20 ఏళ్లుగా ఈ ప్రాంతంలో సేవలందిస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఆరోగ్యసేవలను విస్తరించేందుకు మీ వంటి వారి సహాయ, సహకారాలు అవసరమని ఆయనకు లోకేష్ తెలిపారు. ఇప్పటికే ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలను ఏర్పాటుచేసి నియోజకవర్గవ్యాప్తంగా వైద్యసేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. మంగళగిరి అభివృద్ధి కోసం రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయానికి మీవంతు సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.



























# ప్రకృతి పగ, ప్రభుత్వ దగాకి రైతు లోగిళ్లలో సంక్రాంతి చీకట్లు

[illegible]

**ప్రకృతి పగకు, ప్రభుత్వ దగాకు కర్షకులు కన్నీరు మున్నీరు**

[illegible]

**విపత్తుల సమయంలో రైతుల అప్పులపై మారటోరియం ఏదీ?**

[illegible]

### బీసీల వెన్ను విరుస్తున్న జగన్‌రెడ్డి

## సబ్ ప్లాన్ నిధులు రూ.75 వేల కోట్లు దారి మళ్లించడం దుర్మార్గం



- భీమడోలులో గన్ని వీరాంజనేయులు

[illegible]

## చంద్రబాబును ఓడించడం పెద్దిరెడ్డి తరం కాదు !

- గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటారా?
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.సుధాకర్ రెడ్డి సవాల్



[illegible]

## అభివృద్ధి ప్రధాతను గెలిపించుకుందాం

ధర్మవరం సుబ్బారావు

[illegible]



[illegible]

## కాపుకాసింది చంద్రబాబే..!



- కాపులను అణగదొక్కింది జగన్ రెడ్డి
- తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్

గుంటూరు (చైతన్యరథం): కాపులకు తెలుగుదేశంపార్టీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పేర్కొన్నారు. [illegible] 4200 కోట్ల రూపాయలు [illegible]

## సుపరిపాలనకు సంకేతం రామరాజ్యం



- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు

గన్నవరం (చైతన్యరథం): [illegible] 22న అయోధ్యలో శ్రీ రాముని [illegible]

# స్వర్ణయుగం కావాలా...
# రాతి యుగం కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలి

- చంద్రబాబునాయుడు పాలనలో సంతోషంలో ప్రజలు
- 10వ డివిజన్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): [illegible] 50 కోట్లు [illegible]

[illegible]

# ఉత్సాహంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీలు

- లీగ్-2తో నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో పండగ వాతావరణం
- రోజంతా రోజు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం వరకు పది జట్ల మధ్య ఐదు మ్యాచ్‌లు
- ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి రూ రెండు వేల నగదు బహుమతి



మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ [illegible] ప్రీమియర్ లీగ్-2 పోటీలు [illegible] ఉదయం 7గంటల నుంచి సాయంత్రం వరకు పది జట్ల మధ్య ఐదు మ్యాచ్‌లు జరిగాయి. [illegible]

## అంగన్వాడీలకు మద్దతు తెలిపిన శ్రీరామ్ తాతయ్య



నందిగామ (చైతన్యరథం): [illegible] 30 రోజులుగా [illegible] ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు [illegible]

## నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలి

- కైకలూరులో తెలుగుయువత నేతల ఆందోళన



కైకలూరు (చైతన్యరథం): నిరుద్యోగులకు న్యాయం చేయా లని కైకలూరులో తెలుగు యువత నేతలు ఆందోళన [illegible] 24 సంవత్సరాలు [illegible]


ప్రజల
కోసం
రాష్ట్ర ప్రగతి
కోసం
రా... కదలి రా !!
రా .. కదలి రా !!
TEAM YELLOW